సాక్షి చిత్తూరు

సోమవారం । 15 । జనవరి । 2024



అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

జల్సాలకు అలవాటు పడి బైక్‌లను చోరీ చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

- IIలో



బోయకొండకు పోటెత్తిన భక్తులు

బోయకొండ గంగమ్మ దర్శనార్థం భక్తులు పోటెత్తారు. దీంతో ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి.

- IIలో



సంక్రాంతి సంబరం

కాణిపాకం ఆలయంలో భోగి వేడుకలు, వరద రాజస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణం భక్తిశ్రద్ధలతో జరిపించారు.

- IIలో

న్యూస్‌రీల్

సంతోషం వెల్లివిరిసేలా సంక్రాంతి



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి | డిప్యూటీ సీఎం నారాయణస్వామి | మంత్రి ఆర్‌కే రోజా

తిరుపతి అర్బన్ : సుఖసంతోషాలు వెల్లివిరిసేలా ప్రజలు సంక్రాంతి పండుగ జరుపుకోవాలని డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కే రోజా, ఎంపీలు రెడ్డెప్ప, గురుమూర్తి, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అధికారులు ఆకాంక్షించారు. భగవంతుని ఆశీస్సులతో జిల్లావాసులు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ మేరకు సుహృద్భావ వాతావరణంలో సంక్రాంతి, కనుమ పండుగలు జరుపుకోవాలని సూచించారు.

16న జిల్లా జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా జూనియర్ బాల, బాలికల కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు ఈ నెల 16న జరుగుతాయని జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షురాలు మమత ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఎంపిక పోటీలు తిరుపతి జిల్లా నాగలాపురం ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానంలో నాగలాపురం సర్పంచ్ చిన్నదొరై, ఎంపీపీ సింధుశ్యామ్ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. ఈ పోటీలకు హాజరయ్యే బాల, బాలికలకు 2024 ఫిబ్రవరి 4వ తేదీ నాటికి 20 ఏళ్లలోపు వయస్సు ఉండాలని, బాలుర బరువు 70 కేజీలు, బాలికల బరువు 65 కేజీలు ఉండాలని పేర్కొన్నారు. క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్‌కార్డును తీసుకురావాలని కోరారు. ఈ పోటీల్లో ఎంపికయ్యే వారు నంద్యాల జిల్లాలోని పద్మావతినగర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 20 నుంచి 23 వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఇతర వివరాలకు 94403 45455, 79930 14997 నంబర్లలో సంప్రదించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

23న 'వైఎస్సార్ ఆసరా' విడుదల

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లావ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వైఎస్ఆర్ ఆసరా ముందస్తు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి 22వ తేదీ వరకు ముందస్తు కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ నెల 23వ తేదీన వైఎస్సార్ ఆసరా నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రస్థాయిలో విడుదల చేస్తారన్నారు. ఈ నెల 17, 18 తేదీల్లో ఆసరా కింద లబ్ధి పొందే మహిళల జీవనోపాధి గురించి కార్యచరణ ప్రణాళిక తీసుకోవాలన్నారు. 19, 20 తేదీల్లో స్వయం సహాయక సంఘాల వారీగా సమావేశాలు నిర్వహించి ఆసరా నిధులతో చేపట్టే కార్యక్రమాలపై తీర్మానాలు చేసి, బ్యాంకులకు సమర్పించాలని ఆదేశించారు. 21, 22 తేదీల్లో గ్రామ సమాఖ్య సంఘాల వారీగా సమావేశాలు నిర్వహించి ఆసరా నిధుల విడుదలపై ఏపీఎంలు, సీసీలు చర్చించాలన్నారు. ఈ నెల 24 నుంచి 31 వరకు జిల్లాలోని మండలాలు, మున్సిపాలిటీల వారీగా పోస్ట్ లాంచ్ కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.



కాణిపాకంలో వినాయకుడి ఆలయానికి అనుబంధంగా ఉన్న వరదరాజ స్వామి ఆలయంలో వేసిన భోగి మంటల వద్ద చైర్మన్, ఈఓ, అర్చకులు, అధికారులు



నగరి: డూడూ బసవన్నల సందడి



తవణంపల్లె: దిగువమోదలపల్లెలో ముగ్గులు వేస్తున్న మహిళలు

● సంక్రాంతులు తెచ్చే..

పెద్ద పండుగ సంక్రాంతి ప్రేమలను మోసుకు రాగా.. ప్రతి ఇంటి ముంగిటా అందాల ముగ్గుల మెట్లు.. పతంగుల రెపరెపలు.. గంగిరెద్దుల సందడి.. హరిదాసుల కీర్తనలు.. భోగి తెచ్చిన భోగిపండ్లు.. రంకెలేసిన కోడెగిత్తలు.. కన్నతల్లిలా పల్లె రా రమ్మని పిలువగా.. గుండెల నిండా ఆనందాలను నింపుకుని సుదూరం నుంచి రావడంతో ప్రతి ఇంటా సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. - సాక్షి, చిత్తూరు



నగరిలో మంత్రి రోజా ఇంట భోగి మంటలు



కుప్పం: పండుగకు సిద్ధంగా చెరుకు గడలు



కుప్పం: పండుగ సామగ్రి కొనుగోలు కోసం దుకాణాల వద్ద జన సందోహం



నగరిలో మట్టికుండలు తయారు చేస్తున్న మహిళ

విధుల్లోకి 1,250 మంది అంగన్‌వాడీలు



నాగశైలజ

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా 1,250 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు విధుల్లోకి చేరినట్లు జిల్లా ఐసీడీఎస్ పీడీ నాగశైలజ వెల్లడించారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 12 ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉన్నట్లు తెలిపారు. ఆ ప్రాజెక్టుల పరిధిలో 2,420 మంది కార్యకర్తలు, ఆయాలు పని చేస్తుండగా సమ్మెను విరమించుకుని 1,250 మంది ఇప్పటి వరకు విధుల్లో చేరారని చెప్పారు. మిగిలిన వారు పట్టు వీడి విధుల్లో చేరాలని సూచించారు. పలువురు సమ్మె నుంచి తప్పుకోవడంతో పాటు విధులకు అంతరాయం కలిగించమని, ఇకపై సమ్మెల్లో పాల్గొనమంటూ డిక్లరేషన్ పత్రాలపై సంతకాలు చేశారని పీడీ తెలిపారు.

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. కంపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉన్నాయి. శనివారం అర్ధరాత్రి వరకు 65,962 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 24,962 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారికి కానుకల రూపంలో రూ.3.78 కోట్ల ఆదాయం వచ్చింది. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. టికెట్లు లేని వారికి 8 గంటలు, పత్యేక ప్రవేశ టికెట్లు కలిగిన వారికి 2 గంటల్లో దర్శనమవుతోంది.

రేపటి వరకు ముక్కంటి ఆలయంలో అభిషేకాలు రద్దు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఆలయంలో సోమ, మంగళవారాల్లో అభిషేకాలు రద్దు చేసినట్లు ఆలయ అధికారులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 15న సంక్రాంతి, 16న కనుమ పండుగ, గిరిప్రదక్షిణ సందర్భంగా అభిషేక సేవలను రద్దు చేసినట్లు వివరించారు. భక్తులు గమనించాలని కోరారు.

ఇసుక మాఫియాకు పర్యాయపదం టీడీపీ





కేవీపీఆర్ పేటలో చేపడుతున్న అభివృద్ధి పనులు, టీడీపీ కౌన్సిలర్ ఇంటి ఎదురుగా చేపట్టిన రోడ్డు, కాలువ పనులు



టీడీపీ కౌన్సిలర్ వార్డులో వేస్తున్న సీసీ రోడ్డును పరిశీలిస్తున్న మంత్రి రోజా

- వాస్తవాలు తెలుసుకోకుండా మంత్రి రోజా అనుచరుడు రెచ్చిపోయాడంటూ పచ్చమీడియా అత్యుత్సాహం
- అభివృద్ధి పనులకు తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను అడ్డుకోవడం, మంత్రి రోజాను అగౌరవంగా మాట్లాడ్డంపై వైఎస్సార్‌సీపీ నేతల ఆగ్రహం

నగరి : మంత్రి రోజా అనుచరుడు హెడ్‌కానిస్టేబుల్‌పై రెచ్చిపోయాడంటూ పచ్చమీడియా అత్యుత్సాహం ప్రదర్శించడంపై స్థానిక వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవానికి మున్సిపల్ పరిధిలోని కేవీపీఆర్ పేటలో వరుసగా టీడీపీ కౌన్సిలర్లే అధికారంలో ఉంటున్నారు. ఆ వార్డులో కూడా మంత్రి రోజా రూ.కోటి మేర అభివృద్ధి పనులు చేపడుతున్నారు. అందులో రోడ్డు, కల్వర్టు మరమ్మతు పనులు చేస్తున్నారని, వాటి కోసం ఇసుక తరలిస్తుండగా టీడీపీ శ్రేణులు ఇసుక అక్రమ రవాణా అంటూ పోలీసులను రెచ్చగొట్టి అక్కడకు పంపించారన్నారు. వారిలో టీడీపీకి అనుకూలంగా వ్యవహరించే ఒక హెడ్‌కానిస్టేబుల్ అత్యుత్సాహం ప్రదర్శిస్తూ అభివృద్ధి పనులకే అయితే విడిచిపెట్టాలా? మంత్రి రోజా చెబితే విడిచి వదలాలా? అంటూ రెచ్చగొట్టే రీతిలో మాట్లాడడంతోనే మంత్రి అనుచరుడు ప్రతీష్ ఆగ్రహం వ్యక్తం చేయాల్సి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి జగనన్నను గానీ, మంత్రి రోజాను గానీ అగౌరవపరిస్తే సహించమని తెలిపారు. హెడ్‌కానిస్టేబుల్ ట్రాక్టర్ ఆపడంపై ప్రతీష్ కలగజేసుకున్నారని చెప్పారు. ఇంతలో పచ్చమీడియా ఈ అంశాన్ని భూతద్దంలో చూపడానికి ప్రయత్నిస్తోందన్నారు. ఇదే ప్రత్యూష్‌కు చెందిన ద్విచక్రవాహనాల దుకాణంపై టీడీపీ రౌడీ మూకలు దాడిచేసిన రోజు ఈ పచ్చమీడియా ఏమైందని ప్రశ్నించారు. నగరిలో ఇసుక మాఫియాకు పర్యాయపదం టీడీపీ అని ఎవరైనా ఇట్టే చెప్పేస్తారన్నారు. టీడీపీ పాలనలో ఇసుక కోసం రాద్ధాంతం జరిగిందన్నారు. గత టీడీపీ పాలనలో తెరణి, ఏకాంబరకుప్పం ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని స్థానికులు రోడ్డుపై షామియానాలు వేసి ధర్నాలు, రాస్తారోకోలు చేయడం పచ్చమీడియా మరిచినా, జనం మరచిపోలేదన్నారు. ఇసుక తీసుకొచ్చిన ప్రాంతంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయో లేదో పచ్చమీడియాతో పాటు టీడీపీ నాయకులు ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించుకోవాలని సవాల్ విసిరారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



గుడిపాల: వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎంసీ విజయానందరెడ్డి

గుడిపాల: ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్, చిత్తూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ విజయానందరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నుంచి పలువురు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలోకి చేరారు. మండలంలోని పశుమంద హరిజనవాడ, ఎస్టీ కాలనీలోని 10 మంది తెలుగుదేశం నాయకులు ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరగా, వారికి విజయానందరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరామన్నారు. ఈ సందర్భంగా వినాయకం, కృష్ణమూర్తి, అజిత్, చిన్నకుట్టి, నాగరాజ్, ముత్తు, చిన్నమారెప్ప, ధనరాజ్, హరి తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో ఉన్నారు.

నేడు స్పందన రద్దు

చిత్తూరు కలెక్టరేట్: సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 15న (సోమవారం) కలెక్టరేట్‌లో స్పందన ఉండదని కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం రోజున ప్రభుత్వం సంక్రాంతి పండగను పురస్కరించుకుని ప్రభుత్వ సెలవుగా ప్రకటించిందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ సూచించారు.

అండర్-14 క్రికెట్ రాష్ట్ర జట్టుకు హర్షవర్ధన్‌రెడ్డి


హర్షవర్ధన్‌రెడ్డి

తిరుపతి రూరల్: అండర్–14 విభాగంలో రాష్ట్ర క్రికెట్ జట్టుకు ముచ్చెలి హర్షవర్ధన్‌రెడ్డి ఎంపిక య్యాడు. తిరుపతి రూరల్ మండలం చిగురువాడకు చెందిన ముచ్చెలి ధరణీకుమార్‌రెడ్డి, పుష్ప దంపతుల కుమారుడైన హర్షవర్ధన్‌రెడ్డి స్థానిక అకార్డ్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు. తిరుపతిలోని శ్రీశ్రీనివాస క్రికెట్ అకాడమీలో కోచ్ వాసుదేవరెడ్డి పర్యవేక్షణలో హర్షవర్ధన్‌రెడ్డి ఏడేళ్లుగా శిక్షణ పొందుతున్నాడు. జిల్లా, జోనల్, సౌత్‌జోన్ పోటీల్లో విశేషంగా రాణించాడు. ఈనే పథ్యంలో ఆదివారం నిర్వహించిన సెలక్షన్స్‌లో ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా ఎంపికయ్యాడు. హర్ష వర్ధన్‌రెడ్డి, కోచ్ వాసుదేవరెడ్డిని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, క్రికెట్ జిల్లా జట్టు కార్యదర్శి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, అకార్డ్ స్కూల్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్ ప్రశాంత్‌రెడ్డి అభినందించారు.

రాత్రి చోరీ చేశాడు.. పొద్దున్నే సంతలో దొరికాడు..


రాజేష్

చౌడేపల్లె: ఓ ఇంటి వద్ద కట్టేసిన పొట్టే లును రాత్రికి రాత్రే చోరీ చేసి పొద్దున్నే సంతలో అమ్మి సొమ్ము చేసుకుందామనుకున్న ఓ దొంగకు చేదు అనుభవం ఎదురైంది. ఆ దొం గను రైతులే చాకచక్యంగా పట్టుకుని పోలీసులకు అప్పగించిన సంఘటన చౌడేపల్లెలో చోటు చేసుకుంది. బాధిత రైతు కథనం మేరకు వివరాలిలా.. మండలంలోని సింగిరిగుంట గ్రామంలో శ్రీనివాసులు నాయుడు తన ఇంటి వద్ద కట్టే సిన పొట్టేలు శనివారం రాత్రి 2 గంటల ప్రాంతంలో చోరీకి గురైంది. దీని విలువ సుమారు రూ.25 వేల వరకు ఉంటుంది. బాధితుడు గ్రామస్తులతో కలిసి చుట్టూ వెతికినా ఫలితం లేకపోయింది. అనుమానంతో పీలేరులో పొట్టేళ్ల సంత జరుగుతుండడంతో వెళ్లి వెతకగా అక్కడ సదుంకు చెందిన రాజేష్ సింగిరిగుం టలో చోరీ చేసిన పొట్టేలుతో పాటు వలసపల్లెలో చోరీ చేసిన పొట్టేళ్లను విక్రయించడానికి సిద్ధంగా ఉన్నట్లు గుర్తించారు. వెంటనే రైతులు దొంగ రాజేష్‌ను పట్టుకుని, పొట్టేళ్లను స్వాధీనం చేసుకుని చౌడేపల్లె పోలీసు లకు అప్పగించారు. మండలంతో పాటు పరిసర ప్రాంతాల్లో జరిగిన పొట్టేళ్ల దొం గతనాలకు సంబంధించి పోలీసులు తమదైన శైలిలో దొంగను విచారిస్తు న్నారు. పూర్తి వివరాలు విచారణలో బయటకు వచ్చే అవకాశం ఉంది.

రైల్వే పోలీసుల తనిఖీలు


రైలులో తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ రవి

రేణిగుంట: రేణిగుంట రైల్వే జంక్షన్‌లో జీఆర్‌పీ పోలీసులు ఆదివారం సాయంత్రం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. డీఎస్పీ షేక్ షాను ఆదేశాల మేరకు ఎస్‌ఐ రవి, సిబ్బందితో కలసి స్టేషన్‌లోని వెయిటింగ్ హాళ్లు,, పలు రైళ్లలోని కోచ్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గంజాయి, మద్యం తదితరాలను తరలి స్తున్నారా అనే కోణంలో అనుమాని తుల బ్యాగులను సైతం నిశితంగా పరిశీలించారు.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరం

- కాణిపాకంలో వేడుకగా భోగి పండుగ వేడుకలు
- శాస్త్రోక్తంగా గోదాదేవి కల్యాణం


వరదరాజుల స్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీ వర సిద్ధి వినాయక స్వామి ఆలయంలో మన సంస్కృతి మన పండుగలో ఆదివారం భోగి పండుగను ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మొదటిరోజు భోగి నాడు దేవదాయ-ధ ర్మదాయ శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి అనుబంధ ఆల యమైన శ్రీ వరదరాజుల స్వామి ఆలయం ముందు ఆదివారం వేకువజామున భోగి మంటలు వేశారు. అనంతరం స్వామివారి ఆస్థాన మండపంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి చిన్నపిల్లలను భోగి పండ్లతో ఆశీర్వ దించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్, ఈఓ, అధికారులు ఆలయ సూపరింటెండెం ట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ రమేష్, గిరి దేవస్థాన అధికారులు పాల్గొన్నారు.

వరదరాజస్వామి ఆలయంలో..

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ వరదరాజుల స్వామి ఆలయంలో భోగి పండుగ సంద ర్భంగా ఆదివారం గోదాదేవి కల్యాణాన్ని ఆలయ అర్చకులు, వేదపండితులు శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఉదయం ఆలయం లో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత వరదరా జులస్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిం చి పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవ రణలో గోదాదేవి కల్యాణాన్ని ఆలయ వేదపండితులు శాస్త్రోక్తంగా వేదమంత్రాలు పఠిస్తూ నిర్వహించారు. అనంతరం అమ్మ వారిని మేళతాళాలు, మంగళ వాయిద్యా లతో ఊరేగింపుగా తీసుకొచ్చి పల్లకిలో కొలువుదీర్చి పూజలు చేపట్టి, పురవీధుల్లో మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో ఊరే గించారు. భక్తులు అమ్మవారికి కర్పూర నీరా జనాలు సమర్పించి మొక్కులు తీర్చుకు న్నారు. ఈ కార్యక్రమానికి కాణిపాకంకు చెం దిన ధనుంజయ యాదవ్ కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరిం చారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కోడెగిత్తల జోరు.. యువత హుషారు


పలకల కోసం పోటీ పడుతున్న యువత


దూసుకుపోతున్న కోడెగిత్తలను అదుపు చేసేందుకు పోటీ పడుతున్న యువత

వెదురుకుప్పం : సంక్రాంతి సంబరాలను పుర స్కరించుకుని మండలంలోని మొండివెంగనప ల్లెలో ఆదివారం ఎడ్లపందేలు ఉద్రూతలూగిం చాయి. యువత అరుపులు..కేకలు.. రంకె లేస్తూ దూసుకొస్తున్న కోడె గిత్తలు..జనం కేరిం తలతో జల్లికట్టు దుమ్మురేపింది. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి పశువులను పందేనికి తీసుకొచ్చారు. నిర్వాహకులు ఎడ్లకు పలకలు, వస్త్రాలు కట్టి పందేనికి సిద్ధం చేశారు. అప్పటికే అధిక సంఖ్యలో గ్రామానికి చేరుకున్న యువత పందేనికి సై అన్నట్టు అల్లి వద్ద నిలబడ్డారు. ఎడ్లను ఉసిగొల్పగా, కోడెగిత్తలు రంకెలేసుకుం టూ జన ప్రవాహాన్ని చీల్చుకుంటూ దూసుకు పోయాయి. ఎడ్లను నిలువరించి పలకలు పట్టేందుకు యువత ప్రతాపం చూపారు. అయితే కొన్ని పోట్లగిత్తలు జన ప్రవాహాన్ని సైతం లెక్కచేయకుండా జనాన్ని చీల్చుకుం టూ పరుగులు పెట్టాయి. ఎంత ప్రయత్నిం చినా పశువుల దూకుడును కట్టడి చేయలేక యువత నిరుత్సాహ పడ్డారు.

పలకల కోసం పోటీ..

ఎడ్లను కట్టడి చేసే క్రమంలో ఇరువర్గాల వారు పోటీలు పడ్డారు. నాదంటే.. కాదు నాది అంటూ పట్టుపట్టారు. పలకలు లాక్కునే సందర్భంలో ఒకరికొకరు తోసుకున్నారు. బహుమతుల కోసం యువకులు అరుపులు, కేకలు వేశారు. ఎడ్ల పం దేలు కోలాహలంగా ముగిశాయి. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన జనంతో గ్రామం కిక్కిరి సింది. జల్లికట్టు ఉత్సవాన్ని జనాలు మిద్దెలు, చెట్లు ఎక్కి తిలకించారు.

అంతర్రాష్ట్ర ద్విచక్రవాహన దొంగల అరెస్ట్

- రూ.20 లక్షల విలువ చేసే 22 బైక్‌లు స్వాధీనం
- విలేకరుల సమావేశంలో డీఎస్పీ సుధాకర్ రెడ్డి



వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ సుధాకర్ రెడ్డి

వి.కోట: జల్సాలకు అలవాటు పడి, చెడు వ్యసనాలకు బానిసలై ద్విచక్ర వాహనాలను చోరీ చేసే ఓ అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు డీఎస్పీ సుధాకర్ రెడ్డి తెలి పారు. ఆదివారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో వివరాలు వెల్లడించారు. వి.కోట–కేజీఎఫ్ రోడ్డులోని పత్రపల్లి వద్ద ఆదివారం సీఐ లింగప్ప సిబ్బందితో కలిసి వాహన తని ఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో అనుమానాస్పదంగా బైక్‌పై వస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. వారిని విచారిం చగా బైక్ చోరీల విషయం వెలుగు చూసిం ది. పట్టుబడిన వారిలో కర్ణాటక రాష్ట్రం క్యాసంబళ్ల హుబ్లీ చిన్నకొత్తూరుకు చెందిన కుమార్, వి.కోట మండలం బంగ్లాఊరుకు చెందిన పవన్ కుమార్‌గా తేలింది. వీరు చెడు వ్యసనాలకు బానిస కావడంతో సుల భంగా డబ్బు సంపాదించాలని చోరీలకు అలవాటు పడ్డారు. అందులో భాగంగా ఆం ధ్రా, కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల్లో 22 ద్విచక్ర వాహనాలను చోరీ చేసినట్లు పోలీ సుల విచారణలో వెలుగు చూసింది. అలా చోరీ చేసిన వాటిని వి.కోట మండలం నెర్ని పల్లికి చెందిన గౌస్ బాషా కుమారుడు సలీం , పైపల్లెకు చెందిన అశ్వర్థ నారాయణ కుమా రుడు సుబ్రమణ్యంకు విక్రయించే వారని తెలిపారు. నిందితులు ఇద్దరితో పాటు బైక్ లను కొనుగోలు చేసి విక్రయించిన సలీం, సుబ్రమణ్యంపై కేసు నమోదు చేసి రిమాం డ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ వివరించారు. దొంగలను పట్టుకో వడంతో పాటు వాహనాలను రికవరీ చేయడంలో చాకచాక్యంగా వ్యవహరించిన వి.కోట పోలీస్ సిబ్బందిని డీఎస్పీ అభినం దించారు.

బోయకొండకు పోటెత్తిన భక్తులు


బోయకొండ ఆలయంలో భక్తుల రద్దీ

చౌడేపల్లె: పుణ్యక్షేత్రమైన శ్రీ బోయకొండ గం గమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. అమ్మవారి దర్శనం కోసం ఆం ధ్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అర్చ కులు అమ్మవారిని ప్రత్యేక పూలు, బంగారు ఆభరణాలతో అత్యంత సుందరంగా ముస్తాబు చేశారు. కోరిన కోర్కెలు తీరిన భక్తులు అమ్మవా రికి ప్రత్యేక పూజలతో పాటు, జంతు బలులు ఇచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయంలో ఒక్కసారిగా భక్తుల రద్దీతో పెరగడంతో క్యూలైన్లు నిండి కిటకిటలాడాయి. భక్తులకు అవసరమైన సౌకర్యాలను ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజారెడ్డి, ఆలయ ఈఓచంద్రమౌళి పర్యవేక్షించారు. భక్తులకు ఉచిత తీర్థప్రసాదా లను పంపిణీ చేశారు.

పరిశుభ్రతను పాటించాలి..

బోయకొండ ఆలయం పరిసర ప్రాంతాల్లో భక్తులు పరిశుభ్రతను పాటించాలని చైర్మన్ నాగరాజారెడ్డి సూచించారు. క్యూలైన్లలో భక్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భక్తులు చెత్త వేయకుండా చెత్తకుండీలను సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

సంక్రాంతిని ఆనందంగా జరుపుకోండి



షణ్మోహన్, కలెక్టర్, శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలోని ప్రజలు సం క్రాంతి పండగను ఆనందంగా సుఖసంతోషా లతో జరుపుకోవాలని కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆకాంక్షిం చారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లా డుతూ సంక్రాంతి పండగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. ప్రతి కుటుంబం లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరారు. గ్రామాల్లో నూతన శోభను తెచ్చే పండగ సంక్రాంతి అని అన్నారు. రైతులు పాడి పంటలతో కళకళలాడాలని ఆకాంక్షిం చారు. సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబిం బించే పండుగ సంక్రాంతి అని తెలిపారు. ప్రతి కుటుంబం ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకుని అభి వృద్ధి చెందాలని కోరారు. జిల్లాలోని ప్రజ లకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

స్తంభాన్ని ఢీకొని యువకుడి మృతి


విజయ్ (ఫైల్)

చంద్రగిరి : పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారిపై తొండవాడ సమీపంలో ఆదివారం తెల్ల వారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెం దాడు. వివరాలు.. అగరాలకు చెందిన విజయ్(25) ద్విచక్ర వాహనంపై శానంబట్ల నుంచి స్వగ్రామానికి వస్తుండగా అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నాడు. తలకు తీవ్రమైన గాయం కావడంతో అక్కడికక్కడే మరణిం చాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి మెడికల్ కళాశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

960 కర్ణాటక టెట్రా ప్యాకెట్ల స్వాధీనం


కర్ణాటక మద్యం, నిందితుడి అరెస్ట్ చూపుతున్న పోలీసులు

గుడిపాల: కర్ణాటక మద్యం కలిగి ఉన్న ఒకరిని అరెస్టు చేసి వారి నుంచి మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూరు డీఎస్పీ శ్రీనివాసమూర్తి తెలిపారు. వివరాలు.. మండలంలోని పాపసముద్రం గ్రామానికి చెందిన రమేష్ (46), పిళ్లారికుప్పంకు చెందిన హరి(47) పాపసముద్రంలో కర్ణాటక మద్యం అమ్ముతున్నట్లు చిత్తూరు వెస్ట్ సీఐ రవిశంకర్‌రెడ్డికి అందిన సమాచారం అందిం ది. దీంతో ఎస్‌ఐ రామ్మోహన్, ఐడీ పార్టీ నిర్వహించిన తనిఖీల్లో రమేష్ పట్టుబ డగా అరెస్ట్ చేశామన్నారు. అతని వద్ద నుంచి 90ఎంఎల్ కలిగిన అమృత్ సిల్వర్ కప్ కర్ణాటక మద్యం 960 ప్యాకెట్లు పట్టుబడ్డాయని, వీటి విలువ రూ.82 వేలు ఉంటుందన్నారు. ఇతనిపై గతంలో కూడా తమిళనాడులోని వేలూరు, చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం పోలీస్‌స్టేషన్‌లో అక్రమ మద్యం తరలిస్తుండగా కేసులు పెట్టడం జరిగిందన్నారు. పిళ్లారికుప్పంకు చెందిన హరి పరారీలో ఉన్నాడని తెలిపారు. మద్యం ప్యాకెట్లను సీజ్ చేసి నిందితుడు రమేష్‌ను రిమాండ్‌కు పంపి నట్లు చెప్పారు. కర్ణాటక, తమిళనాడు మద్యం ఎవరైనా రవాణా చేస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

'డబుల్ డెక్కర్'లో లైవ్ ట్రాకింగ్


డబుల్ డెక్కర్ బస్సు

తిరుపతి కల్చరల్ : తిరుపతిలో తొలి సారిగా అందుబాటులోకి వచ్చిన డబుల్ డెక్కర్ బస్సు సేవలను ప్రజ లకు మరింత చేరువ చేసేందుకు డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఆయన ఆదేశాలతో బస్సులో లైవ్ ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. దీంతో బస్సు ఏ ప్రాంతంలో ఉంది, ఎంత దూరంలో ఉంది, ఎంత సమ యంలో రానుంది వంటి వివరాలను ప్రయాణికులు సులువుగా తెలుసుకో వచ్చు. ప్రజలందరూ htt//tinyur.com/52kch7jt లింక్ ద్వారా లైవ్ ట్రాకిం గ్ సిస్టమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ అధికారులు కోరుతున్నారు.